# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 20 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


### వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

○ వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రంలో పంట పొలాల సందర్శన



మిగతా 2లో

### వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

➲ జిల్లా ఎస్పీ వి.రత్న



మిగతా 2లో

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి




స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 19 మనం బ్యూరో:** అనంతపురం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం ప్రజలు, అధికారులు, నాయకులు తమ, తమ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు పరిశుభ్రతను పాటించాలన్నారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ రహిత నగరంగా అనంతపురాన్ని తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల నుంచి నగరం వరకు శుభ్రంగా ఉంచడం వల్ల మన దేశానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇదే భారత ప్రధాని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. కావున ప్రతి ఒక్కరూ నెలలో ఒక్కరోజు తమ

మిగతా 2లో



### ఎలక్ట్రానిక్ వ్యర్ధాలతో పిల్లలు, గర్భిణీలకు ప్రమాదం...

## వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయడం ముఖ్యం..



✦ నగరంలో ఇ-వ్యర్ధాలపై ర్యాలీ, ప్రతిజ్ఞ

✦ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**పుట్టపర్తి, ఏప్రిల్ 19 మనం న్యూస్ :** ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్‌చేతన్ పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా, జిల్లా పంచాయతీరాజ్ శాఖ మరియు నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇ-వ్యర్ధాలపై నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు విద్యార్థులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతరం వై జంక్షన్ వద్ద ఒక నిమిషం విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2లో




## ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ-వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలి



⮳ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి

⮳ ఆకుతోటపల్లిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 19 మనంన్యూస్ ప్రతినిధి :** ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ-వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ- వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ కింద ఉన్న అనంతపురం రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామం వద్దనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. తదుపరి జాతీయ రహదారిలో ఈ వేస్ట్ కలెక్షన్ కౌంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అక్కడే చలి వేంద్రాన్ని ప్రారంభించి నీటిని తాగారు. అనంతరం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. తదనంతరం

మిగతా 2లో



# రాజకీయం నడుమ నలిగిపోతున్న సత్యసాయి కాలనీ

▪ 30 ఏళ్లుగా.. గుక్కెడు తాగునీటి కోసం పోరాటం ▪ శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ కాలనీలో వింత పోకడలు ▪ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు

**కూడేరు ఏప్రిల్ 19( మనం న్యూస్):** మండల కేంద్రమైన కూడేరు శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ కాలనీలో సుమారు 30 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వాటర్ లేక అక్కడి ప్రజలు అల్లాడిపోతున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి మరియు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ లు నేరుగా కలుగచేసుకుంటేనే శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ కాలనీ ప్రజలకు ఉచితంగా ఇంటింటి కోలాయిలు వేస్తారా...?అంటూ కాలనీ మహిళలు అధికారులపై మండిపడుతున్నారు. అయితే గత 30 సంవత్సరాల కాలంలోకి ఒకసారి తొంగి చూస్తే ఏమి జరిగిందంటే.. 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, మరియు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు ఇంటింటి కోలాలు వేయమని ఓటర్లు అడగగా ఓట్లు



సమయం అయిపోని మా పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఇంటింటి కోలాయిలు వేస్తామంటూ ఓటర్లను మభ్య పెట్టేవారనీ, అధికారంలోకి రాగానే ఆయా సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, ముఖ్యంగా మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు, గ్రామపంచాయతీ అధికారులు శ్రీ సత్య సాయి కాలనీ వైపు రావాలంటేనే అక్కడ ప్రజలే లేరు అన్నట్లుగావ్యవహరించిన తీరు చూస్తే బాదేస్తోందని ఆ కాలనీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 సంవత్సరాల గా ఇదే తంతు నడుస్తోంది. ఒకానొక దశలో మాజీ జెడ్పిటిసి దివంగత కొండపల్లి మాదన్న, పదవి హయాంలో

మిగతా 2లో




## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పిల్లలు, గర్భిణీలకు ప్రమాదం...వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయడం ముఖ్యం..

ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల్లో ఉత్పత్తి అయిన ఇ-వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్నదేశాల్లోకిఓడలద్వారాపంపిస్తున్నాయనిఇదిఎంతో ఆందోళనకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు.ఇ-వ్యర్థాలనుశాస్త్రీయంగాతొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం,వెండి,ప్లాటినంవంటిలోహాలనువెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పుట్టపర్తి ఏప్రిల్ 19 మనంన్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ వి.రత్న నిర్వహించారు. ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని , పిచ్చి మొక్కలను ,తొలగించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమంలో, ఎస్పీతో పాటు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, అర్ ఐ లు మహేష్, వలి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, డిటిఆర్బి సిఐ సతీష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్ , ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్ , ఏఎస్ఐ శ్రీరాములు, ఏఆర్ సిబ్బంది , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి సమయం కేటాయించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.అందరిచే స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసి, మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీరాజ్ అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ-వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలి



గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మరుగుదొడ్లు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జామ చెట్లను పెంచాలని, కేంద్రానికి బీరువా ఇవ్వాలని, టాయిలెట్లకు నీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామంలోని కుళ్లాయప్ప ఇంటికి వెళ్లి మరుగుదొడ్డి కట్టుకున్నారా లేదా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, అక్కడ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చేసి గ్రామాల్లో పరిశుభ్రతపై ఎలాంటి యాక్టివిటీలు చేపడతారనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ - వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలని, కొత్త పరికరాలు వచ్చినప్పుడు పాత వాటిని వదిలి వేయాలన్నారు. ఇళ్లతో పాటు ఆలయాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని, కమ్యూనిటీ కాంప్లెక్స్ కూడా కట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరుగు దొడ్లు ఇంటి వెనకాల ఉండేలా చూసుకోవాల న్నారు. పరిశుభ్రత అనేది ఎంతో ముఖ్యమని, ఈ విషయమై ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజలకుతాగడానికి నీటి సౌకర్యం ఉండాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో మండల వారిగా వర్మీ కంపోస్ట్ తయారి, అమ్మకాలు గురించిన వివరాలు అందజేయాలన్నారు. మండలంలో ప్రతి పొదుపు సంఘాలమహిళలు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రామస్తులంతా పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని సూచించారు.ఈ సందర్భంగా చేతులు ఎలా శుభ్రంగా కడుక్కోవాలి అనే విషయమై వైద్య శాఖ సిబ్బంది డెమో చేసి చూపించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి జిల్లా కలెక్టర్, తదితరులు సన్మానం నిర్వహించారు.డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓరామచంద్రారెడ్డి,గ్రామసర్పంచ్ గురుప్రసాద్, ఎంపిడిఓ దివాకర్, తహసీల్దార్ మోహన్ రావు, పంచాయతీ సెక్రెటరీ అశోక్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## రాజకీయం నడుమ నలిగిపోతున్న సత్యసాయి కాలనీ

మొదటిపేజీ తరువాయి...

శ్రీ సత్య సాయి వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీటిని సరఫరా అవుతున్నప్పటికీ కొంత సమయం మాత్రమే సాయిబాబా నీరు ప్రజలకు అందుతుండడంతో కాలనీలో పైపులు వేయించాలని వస్తే అప్పుడు రాజకీయాలు చేసి జరిగే పనులను అడ్డుకున్నారని, మరో మరోసారి జరిగిన ఎన్నికల్లో అప్పటి గ్రామ సర్పంచ్ దివంగత హీరో రామాంజనేయులు శ్రీ సత్య సాయి కాలనీకి పైపులైన్లు వేసి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటానని ముం దుకు వస్తే ఆ సమయంలో కూడా అప్పుడు గ్రామపంచాయతీ అధికారులు సహకరించక పోవడంతో పైపులైను పనులు ఆగిపోయాయన్నారు. అనేకసార్లు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ అప్పటి ఎంపీడీవో దివంగత రాజగోపాల్ సమక్షంలో వత్తిడి చేశామన్నారు. దివంగత కొండపల్లి మాదన్న కోడలు మహేశ్వరి ఎంపీపీగా కొనసాగిన సమయంలో మా కాలనీలో తాగునీటి సమస్య తీవ్ర స్థాయిలో ఉందని కాలనీ ప్రజలు తెలియజేసినప్పటికీ అప్పట్లో ఇంటింటి కోలాయిలు వేస్తామంటూ పివిసి పైపులు సరఫరా చేసినప్పటికీ రకరకాల కారణాల చేత రాజకీయ పార్టీల ఒత్తిడిల కారణంగా అప్పుడు తాగునీటి సమస్య తీర్చలేకపోయారు. కరుట్లపల్లి గ్రామానికి చెందిన మేరీ నిర్మలమ్మ జడ్పిటిసి గా, ఎంపీపీగా కొనసాగిన సమయంలో శ్రీ సత్య సాయి కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలంటూ విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగిందని, అయినా మండల ప్రజా పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చలేకపోయారని ఇక్కడి మహిళలు తూర్పారబట్టారు. అయినా తాగునీటి సమస్య పరి ష్కారం కాకపోగా మరింత జటిలం అయిందని, తమ కాలనీలో ప్రస్తుతానికి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ఉండడంవల్ల, ఆ సంస్థ వారు విడుదల చేసే నీటి కోసం గంటలు గంటలు ఎదురుచూసిన శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ కాలనీ మహిళలు విసుగు చెందిపోయి దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఇప్పటికైనా ప్రస్తుత ఎంపీపి, మండల ప్రజా పరిషత్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు, గ్రామ పంచాయితీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, గ్రామ ఎంపీటీసీ మా కాలనీ గోడు పట్టించుకుని ఉచితంగా వేస్తారని ఆశగా ఎదురు చూస్తూ కాలం వెల్లదీస్తున్నారు. 2025 మార్చి బడ్జెట్ సమావేశాలకు ముందు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో శ్రీ సత్య సాయి వాటర్ ట్యాంక్ కాలనీ వాసులకు ఉచితంగా ఇంటింటి కొళాయిలు వేస్తామని, దీనికోసం రూ.రెండు లక్షలు నిధులు మంజూరయ్యాయని, సాక్షాత్తు ఎంపీపీ, ఎంపీడీవో సమక్షంలోఆర్డబ్ల్యూఎస్ఇంజనీరు నాగదేవి సాంక్షన్ ఆర్డర్ చూపించారు. అయితే నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కాలనీ ప్రజలు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ను కలిసిన ప్రతిసారి కాలయాపన అయ్యేలా కథలు చెబుతోం దని,ఈ విషయంలో ఎంపీడీవో కుల్లాయిస్వామి కలుగజేసుకొని వెంటనే పనులు మొదలు పెట్టాలంటూ గ్రామ పంచాయతీ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికైనా ఉచితంగా ఇంటింటి కోలాయిలు వేయకపోతే వారం రోజుల్లో ఎంపీడీవో ఆఫీసు ముందు కమ్యూనిస్టుల్ని కలుపుకొని దళిత, గిరిజన, మాదిగ దండోరా ప్రజా సంఘాల నాయకులతో మమేకమై ఎంపీడీవో కార్యాలయంలోకి అధికారులను విధులకు వెళ్లకుండా అడ్డుకుంటామని, అలాగే అక్కడే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వంటా వార్పు కార్యక్రమం చేపడతామని కాలనీ మహిళలు హెచ్చరించారు.

## బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

### నివాళులర్పించిన గౌడ/ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్

**అనంతపురం, ఏప్రిల్ 19 మనంన్యూస్** : స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్న అని గౌడ/ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్ పేర్కొన్నారు. గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక గౌడ/ఈడిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌతు లచ్చన్న అనుక్షణం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. గౌతు లచ్చన్న వంటి గొప్పనేతను స్మరించుకునే అవకాశం రావడం గర్వకారణమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడానికి కృషిచేస్తామన్నారు.ఆయనస్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్ గౌడ్, స్వరూప్‌బాబు గౌడ్, శివానంద గౌడ్, రఘురామయ్య గౌడ్, రమణ గౌడ్, విష్ణువర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం ఏప్రిల్ 19 మనం న్యూస్** : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం తన వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీగా గడిపారు. నిత్యం రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఉండే సునీత శనివారం రామగిరి మండలం వెంకటాపురంలోని తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ వరి, టమోటా, సీతాఫలం, నల్లనేరేడు వంటి పంటలను పరిశీలించారు. దిగుబడుల గురించి పంటల సంరక్షకులతో చర్చించారు. అనంతరం కూలీలతో మమేకమవుతూ.. వారి కుటుంబ విషయాలను కూడా తెలుసుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న నిర్మాణాలను కూడా ఆమె పరిశీలించారు. పంటల విషయంలో ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. వేసవికాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. వ్యవసాయంలో ఉన్నంత ఆనందం మరే వృత్తిలోనూ ఉండదని సునీత అభిప్రాయపడ్డారు. తనకు ఏమాత్రం ఖాళీ సమయం దొరికినా... వ్యవసాయ క్షేత్రంలోనే ఎక్కువ సమయం కేటాయిస్తానన్నారు.



# ఎం రాయపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేయండి

### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విన్నపం - మార్కెట్ యర్డు డైరెక్టర్ మీనాక్షి ముద్దరాజు



**రొళ్ల,ఏప్రిల్ 19,మనంన్యూస్:** రొళ్ల మండలం,పంచాయతీ కేంద్రమైన ఎం రాయపురం పంచాయతీ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు పంచాయతీ ప్రజలు,బీజేపీ నాయకులు వినతి పత్రం ద్వారా విన్నవించినట్లు మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్,బిజెపి సీనియర్ నాయకుడు మీనాక్షి ముద్దరాజు తెలిపారు. శనివారం విలేకరులతో అయన మాట్లాడుతూ రొళ్ల మండలం రంగనపల్లలో కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని పంచాయతీ ప్రజలతో పాటు తాను మర్యాదపూర్వకంగా కలసి ఎం.రాయపురంలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించి అభ్యర్థించడం జరిగిందన్నారు. తమ విన్నపం ఆలకించిన మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.గత సంవత్సరం వర్షాకాలంలో అతిసార వ్యాధితో ఎం రాయ పురంలో 5 మంది మృతి చెందిన విషయం తెల్సిందేనన్నారు.అతిసార వ్యాధి నివారణకు జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్ స్వామి దృష్టికి తీసుకెళ్లి వివరించగ తక్షణమే స్పందించిన స్వామి ప్రభుత్వ అస్పత్రి ఉన్నత అధికారులతో మాట్లాడి గ్రామంలో అతిసార వ్యాధి అదుపులోకి వచ్చేవరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారన్నారు.మండల కేంద్రమైన రొళ్లకు ఎం రాయపురం 18 కిలోమీటర్లు దూరంలో ఉందన్నారు. అదే విదంగా గుడిబండ మండలం కూడా 19కిలోమీటర్లు దూరంలో ఉండడంతో రాయపురం పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందక పోవడంరో ఇక్కడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కావున ఎం.రాయపురంలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు సకాలంలోప్రభుత్వవైద్యసేవలు అందించాల్సిందిగా మంత్రిని అభ్యర్థించడం జరిగిందని బిజెపి సీనియర్ నాయకుడు ముద్దరాజు తెలిపారు.



# కిక్కిరిసిన ప్రయాణీకులతో వెళ్తున్న లగేజీ బొలేరోపై కేసు నమోదు...వాహనం సీజ్

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 19 మనంన్యూస్ :** రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఈ రోజు కళ్యాణదుర్గం పట్టణం బళ్లారిమిట్ట ప్రాంతంలో కిక్కిరిసిన ప్రయాణీకులతో వెళ్తున్న లగేజీ బొలేరోపై సి.ఐ యువరాజు చర్యలు తీసుకున్నారు. శెట్టూరు ప్రాంతం నుండీ కళ్యాణదుర్గం పరిసరాలలోని పొలాల్లో పని చేయడం కోసం సదరు వాహనంలో సుమారు 40 మందికి పైగా కూలీలను తరలిస్తున్నట్లు సి.ఐ గుర్తించారు. వారందర్నీ కిందకు దింపి ప్రయాణీకుల ఆటోల్లో



వెళ్లమని సూచించారు. కేసు నమోదు చేసి సదరు వాహనాన్ని సీజ్ చేశారు.ఉపాధి కోసం కిక్కిరిసిన ప్రయాణం చేస్తే ప్రయాణికుల ప్రాణాలకే ప్రమాదం : ఉపాధి కోసం కిక్కిరిసిన ప్రయాణం చేస్తే ప్రాణాలకే ప్రమాదమనే విషయాన్ని గుర్తెరగాలని కళ్యాణదుర్గం యు.పి.ఎస్ సి.ఐ యువ రాజు పేర్కొన్నారు. లగేజీ తరలించే వాహనాలలో ప్రయాణించరాదని సూచించారు. ఎలాంటి అర్జంటు పనులున్నా... అవసరాలున్నా సేఫ్టీ ప్రయాణం ముఖ్యమని భావించాలన్నారు. లగేజీ తరలించే వాహనాలలో మనుష్యలను తీసికెళ్ల డం... పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణీకులను తీసికెళ్లడం చట్ట విరుద్ధమన్నారు. ప్రతీ వాహన దారుడు రోడ్డు సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

# ఈశ్వరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోరంట్ల ఆర్యవైశ్య అధ్యక్షులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మెగా బ్లడ్ క్యాంపు

### - బ్లడ్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం శేఖర్ హాజరు



**గోరంట్ల ఏప్రిల్ 19 మనం న్యూస్** : గోరంట్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గోరంట్ల ఆర్యవైశ్య అధ్యక్షులు బలరాం గుప్తా తల్లి తండ్రులు వెంకట లక్ష్మమ్మ నూకల ఈశ్వరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోబలరాం గుప్తా కన్న తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీసత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి యం శేఖర్ ,రెడ్ క్రాస్ కార్యదర్శి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ , బ్రహ్మ కుమారి మాత ఉమాదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా దేశంలో ని 140 కోట్ల మంది లో కేవలం 37శాతం మాత్రమే అర్హులైన బ్లడ్ డోనర్స్ ఉన్నారు కానీ కేవలం 10శాతం లోపు మాత్రమే బ్లడ్ డొనేట్ చేస్తున్నారని,.హాస్పిటల్ కు వెళ్లే ప్రతి వంద మంది లో 7 మందికి బ్లడ్ అవసరం ఉంటుందని, ఒకరు రక్త దానం చేస్తే 4 గురు ప్రాణాలు కాపాడిన వారవుతారని, పురుషులు ప్రతి 2 లేదా 3 నెలలకు ఒకసారి మహిళలు 4 లేదా 5 నెలల కు ఒకసారి రక్త దానం చేయవచ్చునని ,అందుకే రక్త దానం చేయండి - ప్రాణ దాతలు అవ్వండి అని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమము ఏర్పాటు చేసిన బలరాం గుప్తాకి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వాసవి యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఈ-వ్యర్థాలను సురక్ష పద్ధతిలో రీసైకిల్

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 మనంన్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం పట్టణంలో ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఈ-వ్యర్థాల సేకరణ ర్యాలీ నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నుండి తారక రామ సర్కిల్ (గురునాథ్ థియేటర్ దగ్గర) వరకు జరిగినది. ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మునిసి పల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ-వ్యర్థాలను సురక్ష



పద్ధతిలో రీసైకిల్ చేయాలని, రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ పద్ధతిని అనుసరించాలని, ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకొని పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని, పచ్చదనం పరిశుభ్రత పాటిం చాలని, హిందూపురం ని స్వచ్ఛ ఆంధ్రా వైపు తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి రెడ్డి, నాగమణి, నాగేంద్రమ్మ, ఇర్షాద్ అహమ్మద్, అయుబ్, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, డి.ఎమ్.సి. గంగులయ్య, టీడీపీ నాయకులు నాగేంద్ర, సుమో సీనా, రజాక్, నూరుల్లా, షేక్ రియాజ్, మెప్మా సిబ్బంది సి.ఓ. లు, ఆర్పీ లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వడ్డీతోనే రైతుల పంటరుణాలను క్రమబద్ధీకరణ చేయాలి

### బ్యాంక్ లోనికి వెళ్లకూడదంటూ తాళాలు వేసిరైతన్నలు నిరసన



**శెట్టూరు ఏప్రిల్ 19 మనంన్యూస్ :** రైతే రాజు అని ఈ పదాలు చెప్పుకో వడానికే బాగుంటుంది.ప్రతీ ఏటా పంటరుణాలరెన్యూవల్ సమయంలో రైతుకు తలనొప్పిగా మారుతోంది.కేవలం వడ్డీ చెల్లించటానికేరైతులు తలకిందలౌతుంటే అసలు కుడా చెల్లించాలని బ్యాంకు మేనేజర్ జగదీష్ ఆదేశించడంతో.. రైతుల దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. శనివారం రెన్యూవల్ కోసం వచ్చిన రైతన్నలు బ్యాంకు ముందు నిరసనకు దిగారు పలు నినాదాలతో రైతులు ఆందోళన చేపట్టారు ఎట్టకేలకు దిగివచ్చిన బ్యాంక్ మేనేజర్ జగదీష్ రైతుల డిమాండ్ లను అంగీకరించారని వడ్డీ చెల్లింపుతోనే పంటరుణాలను రెన్యూవల్ చేస్తామని రైతులకు అనుగుణంగానేచెల్లించిన వడ్డీని కూడా వెంటనే రైతుల ఖాతాలకు జమచేస్తామని రైతులకు తెలిపారు. అంతటితో రైతన్నలు నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# మే 1 నుండి ఉచిత వేసవి బడి



**హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 మనంన్యూస్** : హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో మే నెల1వతేదీనుంచిజూన్‌నెల 1వ తేదీ వరకు ఉచిత వేసవి బడి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.సాయికళ-కె.మాళప్ప దంపతులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వస్తు రూపేణా దాతలు అందించు సాయంతో 27 సం.రాల నుండి ఉచిత వేసవి బడులు నిర్వహిస్తున్నామన్నారు. నిరక్షరాస్యత తగ్గించి బాలకార్మికవ్యవస్థనిర్మూలనే ధ్యేయంగా 1999 యేడాది నుండి విద్యాభివద్ధికి కృషి చేస్తున్నట్లు వారన్నారు. కరాటే, కంప్యూటర్, యోగ, క్రీడలు, సంగీతం, నృత్యాలు,చిత్ర లేఖనం, చక్కని దస్తూరి తదితర విద్యలలో విలువలతో కూడిన శిక్షణఅందిస్తున్నట్లు తెలిపారు. 6-14 సం.రాల చిన్నారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగంపరచుకోవాలనిమరిన్నివివరములకుసెల్‌నంబర్ 94411 44630 సంప్రదించాలని కె.సాయికళ-కె.మాళప్ప దంపతులు కోరారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**గుత్తి రూరల్ ఏప్రిల్ 19 (మనంన్యూస్):** గుత్తి పట్టణంలోని ఆర్ఎస్ పోవు రోడ్డు వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ నందు శనివారం విద్యుత్ శాఖ డి ఇ పద్మనాభయ్య పిలై ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ శాఖ డి ఇ పద్మనాభయ్య పిలై మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఏడి కమర్షియల్ రామకృష్ణ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సబ్ స్టేషన్ ఆవరణమునందు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని వారు తెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ నాగేంద్రబాబు, లైన్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సూర్యనారా యణ,ఫోర్‌మెన్ ప్రకాష్, లైన్మెన్ కృష్ణ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా చేర్పులు మార్పులకు సహకరించండి

– మడకశిర ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్య నారాయణ



**మడకశిర,ఏప్రిల్ 19,మనంన్యూస్:** ఓటర్ల జాబితా చేర్పులు,మార్పులకు అన్నిరాజకీయపార్టీలనాయకులుతమవంతు బాధ్యతగా సహకరిం చాల్సిందిగా మడకశిర నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు.మడకశిర తహసీల్దార్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు శనివారం అన్నిరజకీయ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్ఓమాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా శుద్ధికరణ,నూతన పోలింగ్ కేంద్రాలు హెతుభద్దీకారణ చేయడం తదితర అంశాలు పట్ల చర్చించారు.అన్ని రాజకీయ పార్టీలు గ్రామాల్లో బిఎల ఓలకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు కరుణాకర్,లక్ష్మీ నరసింహం,సుబ్బారావు,సెక్షావలి,ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,తదితరులు కాంగ్రెస్,బిజెపి, టిడిపి,వైసీపీ, సిపిఎం, సిపిఐ,జనసేన పార్టీలకుచెందినఆయాపార్టీలప్రతినిధులు,నాయకులు,పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ర్యాలీ



**గుడిబండ,ఏప్రిల్ 19,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలో శనివారం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ గంగాధర్,ఇఓఆర్డి నాగరాజు నాయక్ ల సమక్షంలో ర్యాలీ నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుంచి విద్యార్థులు, అధికారులు,సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు కలసి బస్ స్టాండ్ వరకు పరిశుభ్రత పట్ల నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు.బస్ స్టాండులో వారు మానవ హారంగా ఏర్పడి పరిశుభ్రత,స్వచ్ఛత పట్ల ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వంఎంతోప్రతిష్టగ్మాకంగాచేపట్టినస్వచ్ఛఆంధ్ర–స్వర్ణఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవజంతం చేసే దిశగా బాగా స్వాములు కావాలని అయన పిలుపునిచ్చారు ప్రతి మూడవ శనివారం మండలంలోని గ్రామాలలో స్వచ్ఛత, పరిసుభ్రత పట్ల ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా చేసుకుని, పచ్చదనంనకుపాటుపడాలన్నారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు,పారిశుధ్యకార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిలువ మానవ మనుగడకే ప్రమాదకరం

స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో డీఈ చంద్రశేఖర్

**శెట్టూరు ఏప్రిల్ 19 మనంన్యూస్ :** మండల కేంద్రంలో శనివారం ఎంపీడీఓ రఘురామ రావ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అధితులుగా పంచాయితీ రాజ్ డిఈ చంద్ర శేఖర్ సర్పంచ్ ఉరాల కుమార్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రధానో పాధ్యాయులు ఫిరోజ్ ఖాన్లు హాజరయ్యారు అనంతరం వ్యర్థాలపై అవగాహన ర్యాలీలో పాల్గొని విద్యార్థులచేర్యాలీనిర్వహించారు.. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఇళ్ళు ,కార్యాలయాలు, వాణిజ్య వ్యాపార, స్థలాల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించటం ఎంతో ముఖ్యమని ప్రతీ నెల మూడో శనివారం లో భాగంగా పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నివాహిస్తూ ఎక్కడ పడితే అక్కడ బహిరంగ ప్రదేశాలలోవ్యర్థాల పేరుకు పోవడంవల్ల మానవ మనుగడకు చాలా ప్రమాదమని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరప్రాంతాలునుపరిశుభ్రంగాఉంచుకోవాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు..



# డైవర్షన్ రాజకీయాలు చేయడం టిడిపికి వెన్నతో పెట్టిన విద్య

– విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం శంకుస్థాపనలు పట్ల ఎవరికో పుట్టిన బిడ్డను ముద్దుపెట్టు కున్నట్టు%శీ%ది

– 8నెలలు గడుస్తున్నను మడకశిరకు హంద్రీ నివా నీరు తీసుకుని రావడంలో విఫలం – వైసీపీ కుంచిటి వక్కలిగా విభాగం రాష్ట్ర అధ్యక్షులు రంగేగౌడ్



**మడకశిర,ఏప్రిల్ 19,మనంన్యూస్:** డైవర్షన్ రాజకీయాలు చేయడం తెలుగుదేశం పార్టీ వారికి వెన్నతో పెట్టిన విద్యనని వైసీపీ కుంచిటి వక్కలిగా విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.రంగే గౌడ్ మంత్రుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.శనివారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 18న శుక్రవారం మడకశిర నియోజకవర్గంలోని వైబి హాళ్ళి, రంగన పల్లి, ఇనగలూరు, కేకే పాలెం,శివరం, కదిరేపల్లి,గుండుమల గ్రామాలలో నలుగురు రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు ఎంతో హడావిడిగా, ఆర్భాటంగా పర్యటన చేపట్టారన్నారు. వైబి హళ్లి ఇనగలూరు, శివరం, కదిరేపల్లి గ్రామాలలో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్లు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మంజూరు అయి,నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రారంభనికి సిద్దమైన విషయం తెల్సిందే నన్నారు.సీఎం వైఎస్ జగనన్న ప్రభుత్వంలో గత మార్చి ఏప్రిల్ నెల నుంచి కొత్తగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్న సబ్ స్టేషన్లను మంత్రులు,ఎమ్మెల్యే ఎంతో అర్భట%శీ%గా ప్రారంభించడం ఎవరికో పుట్టిన బిడ్డను తాను ముద్దు పెట్టుకున్నట్టు చందంగా ఉందని అయన ఇద్దేవా చేశారు. జగనన్న ప్రభుత్వం హయాంలో చేసిన పనులను తన ఖాతాలో వేసుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం వింత విడ్డూరంగా ఉందన్నారు. రంగనపల్లి, కేకే పాలెం గ్రామాలకు విద్యుత్ సబ్ స్టేషన్లు కూడా వైసీపీ ప్రభుత్వంలో మంజూరయ్యా యన్నారు.ఎన్నికల కోడ్ కారణంగా వాటి నిర్మాణంనకు శంకుస్థాపన లకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు మడకశిర నియోజక వర్గంనకు ఒక్క సబ్ స్టేషన్నూడా మంజూరు చేయడంలేదన్నారు. పది నెలలు గడిచినా కూడా అభివృద్ధి పట్ల ద్రుష్టి సారించకుండా సీఎం చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు.మడకశిరలో మంత్రులు చెప్పినట్టు సత్యసాయి జిల్లాలో మడకశిరలో అత్యధిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అనడం దయ్యాలు వేదాలు అల్లినట్లుందని అయన ఇద్దేవా చేసారు.ఇంతవరకు ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఆనవాలుకూడా కన్పించడం లేదన్నారు. ఉత్తుత్తి ఆర్భాటాలు, ఆరాటములు, తప్ప వారు చేసింది శూన్యమన్నారు.ప్రజా రంజక పాలన సాగించిన జగనన్న మీద దుమ్మెత్తి పోయడం తప్ప ఇంతవరకు కూటమి ప్రభుత్వం ప్రజలకి ఒరిగింది ఏమి లేదన్నారు. డైవర్షన్ రాజకీయా లకు చంద్రబాబు అండ్ కో కంపెనీకి పెట్టింది పేరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ఆర్సిపి ఎప్పుడు కూడాడైవర్షన్రాజకీయాలకు పాల్పడలేదన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళులా వైఎస్ఆర్సిపి పాలనలో ప్రతి గడప గడపకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.వైసీపీ హయాంలోగ్రామాలలోప్రభుత్వపాఠశాలలు,అస్పత్రులుకార్పొరేట్ పాఠశాలలకు, వైద్యశాలకు దీటుగా ఉన్నాయి అంటే అది జగనన్న చేసిన ఘనతనన్నారు.డాక్టర్ లేని పీహెచ్సీలకు, డాక్టర్ల కొరత తీర్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదప్రజలమెరుగైనవైద్యసేవలుఅందిస్తూ ప్రజల పాలిట జగనన్న ప్రాణదాతగా నిలిచారానన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల కూటమి పార్టీలు ఎన్ని కుళ్ళు, కుతం త్రాలు చేసినా కూడా ఎన్నికల్లో 40 శాతంపైచిలుకుఓట్ల శాతం సాధించిన అసలైన ప్రజానాయకుడు జగన్మో హన్ రెడ్డి నన్నారు.సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలను గాలికి వదిలేసి, రాష్ట్ర అభివృద్ధిని మరిచి, ప్రజా సంక్షేమాన్ని రెడ్ బుక్ రాజ్యంగం పాలనా చేస్తున్నారు తప్ప వారు ప్రజలకు వరిగిందేమి లేదన్నారు.ఇప్పటికైన అధికార పార్టీ వారు తమపంతాను మార్చుకోకపోతే మాత్రం రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో సరైన రీతిలో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రంగేగౌడ్ తెలిపారు.

# వేసవి సెలవుల్లో పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండండి



**రాయదుర్గం ఏప్రిల్ 19 మనంన్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గుమ్మగట్ట మండలం గొల్లపల్లి గ్రామం లో అనంతపురం జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ పిడి. నాగమణి ఆదేశాల మేరకు శనివారం జిల్లా బాలల పరిరక్షణ సంస్థ నుండి ప్రొటెక్షన్ అధికారి గౌని చంద్రకళ నేతృత్వంలో వేసవి సెలవు రోజుల్లో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామ వారి తో కలిసి వేసవి సెలవుల్లో పిల్లలు అనేక రకాల కారణం గా ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉమ్నాయని పలు అంశాల పై అవగాహన కల్పించారు.చిన్న పిల్లలు బావులు, కుంటలు, చెరువులు వద్ద ఈతకు వెళ్లి ప్రమాదవసత్తు చాలా మంది మరణించిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. కావున ఇలాంటివి మన గ్రామం లో మన చుట్టు ప్రక్కల అలా జరగకూడదనే ఉద్దేశం తోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 30 వ తేదీన అక్షయ తృతీయ దినం కావున మంచి శుభ సమయమనే ఉద్దేశం తో అనంతపురం జిల్లాలో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్నది. కావున బాల్య వివాహాల నిరోదానికి అన్ని శాఖలు కలిసి పని చేయాలని తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం అనంతమ్మ,ఎమ్ ఎల్ హెచ్ పి ఫరిదా భాను, అంగన్వాడీ వర్కర్స్ శోభారాణి, మల్లమ్మ, ఆశా వర్కర్స్ లక్ష్మి, సునంద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాడి పెంపకంతోనే ఆర్థిక అభివృద్ధి



**రాప్తాడు, ఏప్రిల్ 19, మనంన్యూస్:** గ్రామాలలోని రైతులు పాడి పశువులు పెంపకం తోనే ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు వీలవుతుందని తెలుగు దేశం పార్టీ రాప్తాడు మండలం ఇంచార్జ్ ధర్మవరపు మురళి, కన్వీనర్ కొండప్ప, ప్రధానకార్యదర్శిశ్రీనివాసులు, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దారు విజయ కుమారి పిలుపు నిచ్చారు. శనివారం లింగనపల్లిలో గోకులం షెడ్ ను ప్రారంభించారు. నాయకులు, అధికారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకి విరివిగా సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే కార్యక్రమాలను స్థానికులు సకాలంలో వినియోగం లోకి తీసుకురావాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు మంజూరు చేసి అమలు చేస్తామన్నారు.కార్యక్రమంలోఏపీవోసావిత్రి,సర్పంచుతిరుపాలు, విశ్వనాథరెడ్డి, తిరుపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సీనా,శివయ్య, నాయకులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**రాప్తాడు, ఏప్రిల్ 19,మనంన్యూస్:** అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు అందించే పోషక ఆహారం తింటేనే సంపూర్ణంగా ఆరోగ్యం ఉంటుందని సిడిపిఓధనలక్ష్మి,సూపర్వైజర్లు నాగరత్న,హేమలత పిలుపు నిచ్చారు. శనివారం రాప్తాడుప్రాథమికపాఠశాలలోగర్భిణీలు,మహిళలు, అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోపోషకాహారంరోజుపంపిణీచేస్తున్నామన్నారు.అంగన్వాడి కేంద్రాల్లోని లబ్ధిదారులు కేంద్రాలకు హాజరై ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణీలు స్థానికప్రభుత్వఆసుపత్రుల్లోనే చికిత్సలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాలలోని అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు చట్టంను రద్దు చేయాలి : సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం

హిందూపురం ఏప్రిల్ 19 (మనం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ సబ్ కలెక్టర్‌కి సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా,హిందూపురం అసెంబ్లీ శ్రీ సత్య సాయి జిల్లా తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. హిందూపురం పట్టణం నందు నిన్న శుక్రవారం 18 ఏప్రిల్ 2025 జరిగినటువంటి ర్యాలీలో పాల్గొన్న హిందూపురం నియోజకవర్గం ముస్లిం సోదరులు ప్రవేశపెడుతున్న తీర్మానం. భారత ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ఆమోదించిన వర్క్ సవరణ చట్టం 2025 తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ చట్టం ముస్లిం సమాజ హక్కులను విరుద్ధంగా ఉందని ముస్లిం సమాజ పవిత్రత పవిత్రమైన ఆస్తులను రక్షించే హక్కును దెబ్బతీస్తుందని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎస్‌డిపిఐ) గట్టిగా నమ్ముతోందని, ఈ చట్టం ద్వారా ముస్లిం సమాజానికి అన్యాయం జరుగుతుందని దీనిని వెంటనే రద్దు చేయాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తుంది. ఈ అన్యాయపరిత చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం సమాజ ఐక్యతను చాటడానికి హిందూపురం నియోజకవర్గ ముస్లింలు ఈ ర్యాలీ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సోషల్ డెమోక్రటీ పార్టీ ఆఫ్ ఇండియా హిందూపురం అసెంబ్లీ శ్రీ సత్యసాయి జిల్లా తరుపున డిమాండ్లు ఇలా ఉన్నాయి. 1. వక్స్ (సవరణ) చట్టం 2025ను వెంటనే రద్దు చేయాలి. 2. ముస్లిం సమాజ హక్కులను కాపాడేం దుకు తగిన చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రంలో దాదాపు 60వేల ఎకరాల వక్ఫ్ భూమి కలిగి ఉంది. ఇందులో 30వేల ఎకరాల వక్ఫ్ భూమిని అన్యాయంగా ఆక్రమించడం జరిగింది. 3. వక్స్ ఆస్తుల రక్షణకు పూర్తి హామీ ఇవ్వాలి. 4. వక్స్ (సవరణ) చట్టం 2025 కు మద్దతు తెలిపిన ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలి. ఈ



తీర్మానాన్ని సమర్థించే వారందరూ ఈ అన్యాయ చట్టానికి వ్యతిరేకంగా మరియు మా న్యాయమైన పోరాటానికి మద్దతుగా చేతులు ఎత్తమని కోరుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా హిందూపురం అసెంబ్లీ కార్యదర్శి మౌలానా అంజాద్ అలీ, ఉపాధ్యక్షుడు సి. దాదాపీర్, అసెంబ్లీ కార్యకర్తలు షేక్ మహమ్మద్ ఉమర్, ఎం. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పు చెల్లించలేదని వ్యక్తిపై వడ్డీ వ్యాపారుల దాడి

– నిత్యం జిల్లాలో ఏదో ఒక చోట అప్పుల బాధతో రైతుల ఆత్మహత్య – తారస్థాయికి వడ్డీ వ్యాపారుల వేధింపులు

**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 19 మనంన్యూస్ :**
అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం విరుపాపురం గ్రామానికి చెందిన దొమ్మర ఆదినారాయణ (47) పై పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన అధిక వడ్డీ వ్యాపారులు ఎస్. మమ్మద్ రఫీ, మౌలాలి శనివారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు సమీపంలో దాడి చేశారు. దొమ్మర ఆదినారాయణ వడ్డీ వ్యాపారి మహమ్మద్ రఫీ కి లక్ష రూపాయలు అప్పు చెల్లించాల్సి ఉంది. యూనియన్ బ్యాంకు వద్ద రోజు వడ్డీ వ్యాపారం చేస్తున్న మహమ్మద్ రఫీ తనకు మూడు రోజులకు నూటికి రెండు రూపాయల వడ్డీ ప్రకారం అప్పు ఇచ్చాడని, మూడు రోజులకు ఒకసారి 2000 రూపాయల ప్రకారం వడ్డీ చెల్లించానని బాధితుడు ఆదినారాయణ తెలిపారు.



బాధితుడు తెలిపిన ప్రకారం లక్షకు నెలకు 20 వేల రూపాయల వడ్డీ అవుతుంది. పెద్దవడుగూరు యూనియన్ బ్యాంక్ వద్ద ఇలాంటి వడ్డీలు వసూలు చేయడం సర్వసాధారణం. మహమ్మద్ రఫీ బ్యాంకు సమీపంలో ఒక షాపు పెట్టుకొని షాపు కేంద్రంగా పెద్ద ఎత్తున అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి సకాలంలో చెల్లించని పక్షంలో ఈ విధంగా మనుషులను పెట్టి కూడా దాడులు చేసి వసూలు చేస్తున్నట్లు బాధితులు తెలిపాడు. అనంతపురం జిల్లాలో రైతుల పైన, వ్యాపారుల పైన, సాధారణ వ్యక్తుల పైన అధిక వడ్డీ వ్యాపారులు దాడులు చేయడం ఇటీవల కాలంలో పెరిగిపోయింది. వడ్డీ వ్యాపారులు పోలీసులు, రాజకీయ నాయకుల చేత ఒత్తిడి తెప్పించి వేధింపులకు గురి చేస్తుండగా నిత్యం జిల్లాలో ఎక్కడో ఒక దగ్గర రైతులు అప్పుల బాధతలలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తన పైన దాడి చేసిన ఎస్. మహమ్మద్ రఫీ, మౌలాలి పై కేసునమోదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితుడుదొమ్మర ఆదినారాయణ కోరారు. అధిక వడ్డీవ్యాపారులపై అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ చర్యలుతీసుకోవాలనిబాధితుడు వేడుకున్నాడు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ



**చిలమత్తూరు, ఏప్రిల్ 19, మనంన్యూస్:** ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ మండల పరిధిలోని వీరాపురంలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులు, వ్యవసాయ అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై మరికొంతమంది రైతులకు అవగాహన కల్పించారు. కేఏపీ, ఘణ, ద్రవ జీవామృతాలు గురించి వివరించారు. ఘనద్రవ జీవామృతం ఉపయోగంచడం వల్ల భూమి బలంగా ఏర్పడుతుందని తెలిపారు. ఈ నేలల్లో పంటలను సాగు చేస్తే మంచి ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండాబలమైన,ఆరోగ్యకరమైనఆహారాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ దేవమ్మ, లక్ష్మమ్మ, సోమశేఖర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులు శంకరప్పతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి రూరల్ ఏప్రిల్ 19 మనం న్యూస్ :**
గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు యువనేత గుత్తి. పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు శనివారం రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది,. ఈసందర్బంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సహాయపడాలి అనే ఉద్దేశ్యంతో అర్హత కలిగిన రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ తో ఇవ్వడం జరిగింది, ఈసందర్బంగా ఇక్కడ రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు, రైతులకు సహాయపడాలి అనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని వచ్చే నెలలోఅన్నదాతపథకంకిందప్రతి రైతుకు 20,000 కేంద్ర ప్రభుత్వం తో కలిపి రైతులకు కూటమి ప్రభుత్వం సహాయం అందిస్తుందని అందుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేబినెట్ లో కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందిఅనికచ్చితంగారైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని గుమ్మనూరు జయరాం తెలిపారు.. ఈకార్యక్ర మంలో వ్యసాయ అధికారులు వెంకటరాముడు. గుత్తి పట్టణం. మండల కూటమినేతలు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు...

# రేషన్ సరుకులు పంపిణీ లో డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...

– డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్



**గోరంట్ల ఏప్రిల్ 19 మనంన్యూస్ :** ప్రభుత్వం పేద ప్రజలకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న రేషన్ సరుకులు పంపిణీ లో డీలర్లు అవకతవకలకు పాల్పడినా...డీలర్లు తూకం తక్కువ ఇచ్చినా కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ డీలర్లను హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించినమండలస్థాయిడీలర్లసమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేషన్‌డీలర్‌కుఏర్పాటుచేసిసమావేశంలోఆయన మాట్లాడుతూ రేషన్ షాపులో ప్రతి కార్డుదారులకు ఖచ్చితమైన తూకాలతో బియ్యం పంపిణీ చేయాలని, ఇలాంటిఅవకతలకుపాల్పడరాదనితెలిపారు. ఈసందర్భంగాడీలర్ల సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలోమండలడీలర్లు,అధికారులు పాల్గొన్నారు.

# గుత్తి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**గుత్తి రూరల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంద్ర – స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమంలో భాగంగా ఈ– వ్యర్థాల సేకరణ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడమైనదని మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరాలు వెల్లడిస్తూ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించుటకు ఆదేశించిన ఆదేశాల మేరకు గుత్తి మునిసిపాలిటీ పరిధిలో గృహాల నుండి, హాస్పిటల్స్ నుండి, ప్రభుత్వ కార్యాలయాల నుండి, ప్రైవేట్ సంస్థల నుండి ఈ–వ్యర్థాలు సేకరణ కార్యక్రమ గుత్తి ఆర్.యస్ పూలే విగ్రహం వద్ద నుండి రెహనా స్కూల్ వరకు చేపట్టడమైనది. ఈ కార్యక్రమంలో ఈ–వేస్ట్ పరిధిలోకి పనికిరాని మిక్సీలు, పనికిరాని మొబైల్స్, పాత టీవీలు, పాత రేడియోలు, పాత కరెంట్ వైర్లు, వాడని డిష్ వైర్లు, పాత మోటార్లు, స్పీకర్లు, చెడిపోయిన కంప్యూటర్లు, పాత వాషింగ్ మిషిన్లు, పాత ఏ.సి లు, పాత ఫ్యాన్లు, పాత చార్జర్లు వంటి వస్తువులను మునిసిపాలిటి వారి ద్వారా ప్రత్యేకంగా నిర్వహించిన ఈ–వేస్ట్ డ్రైవ్ యందు సేకరించి వాటిని సాంకేతిక రీసైక్లింగ్ చేయుటకు పంపడము జరుగుతుందని మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. తమ వార్డుల యందు ఈ–వేస్ట్ వస్తువులు అందించే వారు మునిసిపల్ శానిటేషన్ సెక్రెటరీల ద్వారా వాహనానికి అందజేయాలని పెద్ద ఎత్తున ర్యాలీ ద్వారా ప్రతిజ్ఞలు, అవగాహన కార్యక్రమాలు




చేపట్టారు. ఈ సమాచారాన్ని పట్టణ ప్రజలందరికి తెలిజేయటకు అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గుంతకల్లు ఆర్.డి ఓ శ్రీనివాసులు, డి. యల్ డి.ఓ విజయలక్ష్మి, గుత్తి మండల తాసిల్దార్ ఓబులేసు,డిప్యూటీ తాసిల్దార్ సూర్యనారాయణ, వీఆర్వో సురేంద్ర,డి.ఈ.ఈ హేమచంద్ర,మేనేజర్ రాంబాబు,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, ఆర్.ఓ కమలాకర్ సతీష్, మునిసిపల్ సర్వేయర్ దినేష్ రెడ్డి, టిపిబి ఓ అప్పస్వామి,హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, మునిసిపల్ సిబ్బంది రవికిరన్, నాగార్జున, చంద్రకళ, సతీష్, జరీనా, శ్రీదేవి, రామరాజ్యాలక్ష్మి, ఫాయాజ్ అహ్మద్, సుజాతమ్మ,ఏ.ఈ లు హరికిరన్, రవికుమార్, సచివాలయ సిబ్బంది, మెప్మా సిఓలు చంద్ర శేఖర్, సురేఖ, పట్టణ టిడిపి అధ్యక్షుడు యమ్ కె చౌదరి, టిడిపి నాయకులు రమేష్, ప్రతాప్, చికెన్ శీనా వార్డు ఇన్స్ ఛార్జ్‌లు, నాయకులు, మాజీ కౌన్సి లర్లు, డి.పిఓ నరేష్, మెప్మా ఆర్.పి లు, పట్టణ/స్లమ్ సమాఖ్య ల ప్రతినిధులు, మహిళా సంఘాల అభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు

**అమరాపురం,ఏప్రిల్ 19,మనంన్యూస్:**
అతిపురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతీ,తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమం లో బెంగళూరు, తుమకూరు, కొరటగెరె, పావగడ, చళ్ళకెర, ఉమ్మడి అనంతపురము జిల్లా తదితర ప్రాంతాల నుంచిఅధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థల బెడదతో...ప్రభుత్వ కళాశాలలకు తగ్గిన డిమాండ్

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేర్పించండి - గ్రామీణ ప్రాంతాలకు వెళుతున్న కళాశాల సిబ్బంది





**ధర్మవరం ఏప్రిల్ 19 మనం న్యూస్ :** కార్పొరేట్ కళాశాలలో ప్రైవేట్ విద్యా సంస్థల బెడదతో ప్రభుత్వ కళాశాల వారు నేరుగా గ్రామీణ ప్రాంతాలకు ప్రజల వద్దకు వెళుతున్నారు. గతంలో ప్రభుత్వ కళాశాలలో సీట్ల కోసం ప్రజలు కళాశాల చుట్టూ తిరిగేవారు. నేడు ప్రభుత్వ కళాశాల సిబ్బందియే ప్రజల వద్దకు వెళుతున్నారు. ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సిబ్బంది ప్రతిరోజూ ధర్మవరం చుట్టుపక్కల గల గ్రామీణ ప్రాంతాలకు వెళ్తున్నారు. ప్రభుత్వ హైస్కూళ్ల లో ప్రధానోపాధ్యాయులను కలిసి కళాశాలకు సంబంధించిన కరపత్రాలు అందిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినులను తమ కళాశాలలో చేర్పించే విధంగా చూడాలని హెచ్. ఎం లను కోరుతున్నారు. అంతేకాక పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు కనుగొని వారికి ఫోన్ చేసి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేర్పించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ విధంగా ప్రతిరోజు ధర్మవరం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు వెళుతూ అక్కడి ప్రభుత్వ హైస్కూల్లో హెచ్ఎం లను కలిసి కరపత్రాలు అందించి విద్యార్థినులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించే విధంగా చూడాలని కోరుతున్నారు. చిగిచెర్ల గ్రామానికి వెళ్లి అక్కడి హై స్కూల్ హెడ్మాస్టర్ ను కలిసి కరపత్రం అందించి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినులకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉన్న సౌకర్యాలను, అందిస్తున్న చక్కటి విద్యా బోధన గురించి తెలియజేయాలని కోరారు. అదే విధంగా గ్రామానికి చెందిన జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ చిగిచెర్ల ఓబిరెడ్డిని కలసి కరపత్రం అందించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 2021 - 22 లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ స్థానంలో రావడం జరిగింది. ఇటీవల వచ్చిన పరీక్ష ఫలితాల్లో 86శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగింది. కళాశాలలో నిష్ణాతులు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారు. చక్కగా బోధిస్తున్నారు. చదువులో వెనుక పడ్డ వారిని గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పేద విద్యార్థినులకు తెలుగు అకాడమిక్ పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన విద్యార్థినులకు స్కాలర్షిప్ సౌకర్యం కల్పించారు. అంతేకాక విద్యార్థినులందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతోంది. కళాశాల ఆవరణంలో విశాలమైన ఆటస్థలం ఉంది. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి, ఓ.ఎ, ఎమ్మెల్టి ఎం పి. హెచ్. డబ్ల్యు వంటి కోర్సులు ఉన్నాయి. ఇవి కాక విద్యార్థినుల కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను నెలకొల్పారు. ముఖ్యంగా కళాశాలలో కళాశాల అభివృద్ధి కమిటీ వారు దాతల సహకారంతో ప్రతిరోజు మధ్యాహ్నం భోజన పథకాన్ని చక్కగా అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్నవారికి కళాశాలలోనే బస్సు పాసులు అందజేస్తున్నారు. ఈ విధంగా తమ కళాశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని ప్రతి ఏటా ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతోందని కళాశాల సిబ్బంది తెలియజేస్తున్నారు. కనుక కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థల జోలికి వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని విద్యార్థినుల తల్లిదండ్రులను కోరుతున్నారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకలకు తరలిరండి

మండల పార్టీ కన్వీనర్ కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి జయప్ప





**అగళి,ఏప్రిల్ 19 మనంన్యూస్:** మండలకేంద్రంలోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద ఆదివారం చేపట్టబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు,సి బి ఎన్ అభిమానులు,తరలిరావాలని మండల పార్టీ కన్వీనర్ కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, తెలిపారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ప్రియతమ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఉంటుందన్నారు. జడ్పిటిసి సభ్యులు, మండలంలోఉన్నతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు, ఎంపీపీ,మాజీఎంపీపీలు,వైస్ఎంపీపీలు,ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల తెలుగుదేశం పార్టీ కమిటీసభ్యులు,జన్మభూమికమిటీసభ్యులు,బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, వార్డ్మెంబర్లు,మార్కెట్యార్డ్డైరెక్టర్లు,ఆయకట్టుఅధ్యక్షులు,డైరెక్టర్లు, డీలర్లు, పార్టీఅనుబంధనాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, సిబిఎన్ అభిమానులు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పైడేటి గ్రామం లోకాఫీ విత్ వైసీపీ క్యాడర్ ప్రోగ్రాం

- దొంగ హామీలు ఇచ్చే చంద్రబాబును నమ్మొద్దు - మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షుడు రాలు ఉషాశ్రీచరణ్
- సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని అమలుపరచుకుండా ప్రజలకు దగా చేసిన కూటమి ప్రభుత్వం





**పరిగి ఏప్రిల్ 19 మనం న్యూస్ :** పరిగి మండలం, పైడేటి గ్రామంలో మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురా పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఉషాశ్రీచరణ్ ఉదయమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలతో కలిసి కాఫీ విత్ వైసీపీ క్యాడర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి, అందర్నీ పలకరిస్తూ... వైసీపీ ప్రభుత్వంలో జగనన్న చేసిన సంక్షేమం గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ, ప్రస్తుతకూటమి ప్రభుత్వం నాయకులు నమ్మించి ఓట్లు వేయించుకొని, సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని అమలుపరచుకుండా, ప్రజలనుఅన్యాయం చేశారని, ఇలాంటిదొంగ హామీ లు ఇచ్చే చంద్ర బాబును నమ్మొద్దు అని గ్రామ ప్రజలకువివరించారు.మండల వైసీపీనాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# హంస వాహనంపై చౌడేశ్వరిదేవి

**అమడగూరు ఏప్రిల్ 19 మనంన్యూస్ :** అమడగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు హంస వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు హంస వాహన కార్యక్రమాన్ని గాజులపల్లి కి చెందిన జి రామ్మూర్తి, జి శాంతమ్మ, నితిన్, ఓ బాలకృష్ణ, శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు ఉత్సవ నిర్వాహకులుగా వ్యవహరించారు ఎంతో భక్తిశ్రద్ధల తో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు తీర్థప్రసాదాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో విద్యుత్ లైట్లతో పొలహారలతో అలంకరించారు అమ్మవారు భక్తులకు హంస వాహనంపై దర్శనం ఇచ్చింది ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి ముక్కులు తీర్చుకున్నారు అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం భజనలు కోలాటాలు వెసి భక్తి పాటలు సినిమా పాటలు తో కోలాహలంగా పూజా కార్యక్రమం నిర్వహించారు



# రేషన్ సరుకులు డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలి : తహశీల్దార్ సుబ్బారావు

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - సిఎస్డిటి భాగ్యలక్ష్మమ్మ



**అగళి,ఏప్రిల్ 19 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రేషన్ డీలర్లు ఎండియు ఆపరేటర్లతో సిఎస్డిటి భాగ్యలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సుబ్బారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం పేద ప్రజలకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న రేషన్ సరుకులు పంపిణీ లో డీలర్లు ఎండియు ఆపరేటర్లు అవకతవకలకు పాల్పడినా తూకంలో తక్కువ ఇచ్చినా కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. సిఎస్డిటి భాగ్యలక్ష్మమ్మ మాట్లాడుతూ రేషన్ షాపులో ప్రతి కార్డుదారులకు ఖచ్చితమైన తూకాలతో బియ్యం పంపిణీ చేయాలని, ప్రతి నెల 15వ తేదీ లోపు 100 శాతం పంపిణీ పూర్తి చేయాలన్నారు.ఎలాంటిఅవకతకలకు పాల్పడరాదని ఏ ఒక్క కార్డుదారుల నుండి సరుకుల పంపిణీ పై ఫిర్యాదులు రాకూడదు అని తెలిపారు. అనంతరం డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు గురన్న, వీఆర్వోలు,మండల డీలర్లు, ఎండియు ఆపరేటర్ లు,పాల్గొన్నారు.

# 21వ తేదీన ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతికీ ప్రవేశపరీక్ష...ప్రిన్సిపాల్ సతీష్



**గాండ్లదిన్నె ఏప్రిల్ 19 మనంన్యూస్ :** స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష 21-04-2025వ తేదీన అనగా సోమవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతుంది. వాస్తవంగా ఆదివారం జరగవలసిన ఈ పరీక్ష, ఈస్టర్ పర్వదినం కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారానికి వాయిదా వేయడం జరిగింది. 21-04-2025 న విద్యార్థులు పాఠశాల వద్దకు ఉదయం 9:00 గంటలలోగా చేరుకోవాలి, 10 గంటల తర్వాత ఎవరినీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదు. గాండ్లదిన్నె ఆదర్శ పాఠశాలకు 100 సీట్లకు గాను 193 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేశ పరీక్ష తేదీలో జరిగిన మార్పును గమనించి సోమవారం పరీక్షకు హాజరు కావలసిందిగా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాకే సతీష్ తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు



**పెనుకొండ ఏప్రిల్ 19 మనం న్యూస్ :** మండల పరిధిలోని గుట్టూరు సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారిపై శని వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నేకొత్తపల్లి మండలం చిన్నపల్లి గ్రామానికి చెందిన సిగండి పెద్దమల్లేష్ ( 21) అక్కడికక్కడే మృతిచెందాగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కావటి సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులు ఇరువురు చెన్నేకొత్తపల్లి నుండి ద్విచక్ర వాహనంపై కియా పరిశ్రమకు వస్తూ పెట్రోల్ కొరకు రోడ్డు దాటుతుండగా బెంగళూరు వైపు నుండి అనంతపురం వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ సురేష్ ను చెన్నేకొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మరణించిన మల్లేష్ మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచారు. కియా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**గార్లదిన్నె ఏప్రిల్ 19 మనంన్యూస్ :** ప్రతి నెల 3వ శనివారమున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పుట్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మి కుల ను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లా డుతూ ఈ - చెక్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు రీ సైక్లింగ్ చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. భూమి లో కలిసిపోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ను పోగు చేయాలని, వాటిని సేకరించి రీ-సైక్లింగ్ నిర్వహణతో కాలుష్యం కలుగకుండా నివారించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంచాయతీ కార్యాలయం



సమీపంలోనూ మరియు ఎస్సీ కాలనీ నందు మొక్కలు నాటారు. ఆ తర్వాత మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సదుపాయాలుగురించిసిబ్బందితోఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగులతో మాట్లాడారు. సౌక ర్యాలు, అలాగే అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. కూటమిప్రభుత్వం ప్రజలకు కావలసిన వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ, ఇంకా మెరుగైన వైద్యపరీక్షలు, సేవలుఅందించేందుకుకృషి చేస్తోందని. పలువురు ఆసుపత్రిలోని విద్యుత్ సమస్యల గురించితెలియజేయగావెంటనేతగు చర్యలు చేపట్టి పరిష్కారంచేయాలనిఅధికారులు ఆదేశిం చడం జరిగిందిఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ పేర్కొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు




**అనంతపురం ఏప్రిల్ 19 మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని అరవింద నగర్‌లో గల జీసస్ కంఫ్యాషన్ చర్చ్ నుండి రన్ ఫర్ జీసస్ ర్యాలీ గౌరవ అధ్యక్షులు సిఎస్ఐ చర్చ్ పాస్టర్ బెన్హర్ బాబు ప్రార్థన చేసి జెండా ఊపి రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ అరవింద నగర్ లోని సిఎస్ఐ చర్చి మీదుగా జడ్జి బంగ్లా, కోర్ట్ రోడ్‌లోని గాస్పల్ హాల్ అసెంబ్లీ వద్దకు చేరుకోగానే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ర్యాలీలో పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రన్ ఫర్ జీసస్ ర్యాలీ క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్ మీదగా ఎస్ఐయు చర్చికి చేరుకున్నాక అక్కడ రన్ ఫర్ జీసస్ వైస్ చైర్మన్ ఎస్ఐయు చర్చి పాస్టర్ సంపత్ విజయ్ కుమార్ ఏసుక్రీస్తు మరణ మరియు పునరుత్థానం గురించిన సందేశాన్ని అందించారు చివరగా రన్ ఫర్ జీసస్ చైర్మన్ టి పి వరప్రసాద్ రెడ్డి ప్రార్థన ఆశీర్వాదాల తో ఈ కార్యక్రమాన్ని ముగించారు అనంతరం ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ చీఫ్ కన్వీనర్ కాంతి జాన్ వెస్లీ మాట్లాడుతూ ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రైస్తవులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ మోసెస్ అనిల్ కుమార్, కో కన్వీనర్లు కొఠారి విక్టర్ డేనియల్, జి.విల్సన్, ఎన్. కమల్ వైస్ చైర్మన్లు ఫాదర్ జోసఫ్, నెహెమ్యా నాగరాజు, ఎస్. యెషయా, టిడిపి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మరియు నగరంలోని చర్చి పాస్టర్లు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

### సేకరించిన వ్యర్థాలను నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఈ వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేయాలి - ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ




**అనంతపురం ఏప్రిల్ 19 మనంన్యూస్ ప్రతినిధి:** విద్యార్థులందరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని, సేకరించిన వ్యర్థాలను నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఈ వ్యర్థాల కేంద్రంలో అందజేయాలని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మశ్రీ పిలుపు నిచ్చారు. శనివారం ఆమె తన కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లు తమ కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. మొక్కలు నాటారు.అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్చాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంబంధించిన అనేక విషయాలను తెలియజేసారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను గుర్తించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్చాంధ్రగా మార్చాలన్నారు. ఇందుకోసం తోటి వారికి స్వచ్ఛత పై ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సేకరించిన వ్యర్థాలను అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఈ వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని అందరితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో విష్ణుప్రియ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అజయ్ కుమార్, చంద్రశేఖర్, తేజేష్ నాయక్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### – పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన
### – పాల్గొన్న మండల టీడీపీ నేతలు కార్యకర్తలు

**తనకళ్ళు,ఏప్రిల్ 19(మనంన్యూస్):** మండల పరిధిలోని టీ.సదుం గ్రామలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం పాల్గొన్నారు.అనంతరం పాఠశాలకు సంబంధించిన ప్రహరీగోడ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసారు.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నియోజకవర్గం వ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నేను ప్రత్యేకంగా దృష్టిపెడతానని ఈ ప్రభుత్వం ప్రజలకు మంచే చేసే విదంగా పాటుపడతాధని ప్రజలందరికీ త్వరలోనే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసేకి ప్రణాళిక సిద్ధంగా ఉందని ఎవరు అపోహలకు తావు ఇవ్వదు అని త్వరలోనే రైతులకు,విద్యార్థులు ఆర్థిక బోరసా కార్యక్రమాలు చెస్తోందని, ప్రభుత్వ టీచర్లు కూడా విద్యార్థులుకు మంచి విద్యా బోధనతో పాటు మంచి క్రమశిక్షణ నేర్పించె విదంగా చూడాలని ఉపాధ్యాయిలుకు హితబోధ చేయాలని ఈ సందర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పూల రెడ్డెప్ప,వెలుగు ఏపీఎం జయంతి, టీచర్ రవి స్వామి, ఎంఈవో 2 కళ్యాణి.టీడీపీ నాయకులు:- మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి,బీగం శంకర నాయుడు, మాజీ మార్కెట్ యర్డు ఛైర్మెన్ ఈశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు బుగుడేగోవిందు,తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి పీజీ మల్లికార్జున, హస్పెటల్ డవలప్మెంట్ కమిటీ మెంబర్ సోంపాళ్యం నాగభూషణ, రజిక సాధికారిక నియోజకవర్గం అధ్యక్షులు మీరాసి వేమనారాయణ,క్లస్టర్ ఇంచార్జి రవి,షబ్బీర్, ఓబులేసు,పాల్గొన్నారు.



## గోరంట్ల స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి

### – చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణాదారులకు హితవు పలికిన జిల్లా ప్రత్యేక అధికారి
### – మనమిత్ర వాట్సాప్ గ్రూప్ సేవలను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ



**గోరంట్ల,ఏప్రిల్ 19 మనం న్యూస్ :** స్వర్ణాంధ్ర"-2047 సంకల్పంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛంద్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది శ్రీ సత్య సాయి జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పేర్కొన్నారు. శనివారం జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా గోరంట్ల పట్టణంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు.పంచాయితీల్లో ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్త ను తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంత మేర డిస్పోజిల్ చేసింది, ఎన్ని కేజిల వరకు సేకరించిన వివరాలపై ఆరా తీశారు.చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణాదారులకు హితవు పలికిన జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ గోరంట్ల మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో మూడవ వార్డులో రాజశేఖర్ రెడ్డి దుకాణదారుడు నందు ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ అయినా 952300009 కి వారితోనే హాయ్ అని మెసేజ్ పెట్టించి మన మిత్ర(వాట్సాప్ గవర్నెన్స్) నుండి 12 రకాల డిపార్ట్మెంట్ నుండి మొదటి విడత లో 161 పౌర సేవలను అందిస్తున్నారని తేజియజేయడం జరిగినది... ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలను కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చూసుకున్నారని కూడా తెలియజేయడం





జరిగినది..హర్షవర్ధన్ అనే అతను ఇదివరకే వాట్సాప్ గవర్నెన్స్‌ను ఉపయోగించి ఇంటర్ ఫలితాలను తన ఫోన్ లోనే చేసుకున్నారని తెలియజేశారు.శక్తి యాప్, మన మిత్ర యాప్‌లో ఏఏ సేవలు అందుబాటులో ఉన్నాయో విస్తృతంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఆన్ లైన్ మోసాలు జరగకుండా సైబర్ సెక్యూరిటీ క్యూ ఆర్ కోడ్ ద్వారా చేయాలన్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, ఆర్డీవో సువర్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గోల్డెన్‌మార్క్ ఫర్టికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ డీలర్ల సమావేశం



**మడకశిర,ఏప్రిల్ 19,మనంన్యూస్:** మైక్రోన్యూట్రియంట్స్, వాటర్ సొల్యూబుల్ ఫర్టిలైజర్స్, బయోస్టిమ్యులెంట్స్ తయారీలో ప్రముఖంగా ఎదుగుతున్న గోల్డెన్‌మార్క్ ఫర్టికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, తమ డీలర్ల సమావేశంను హైదరాబాద్ లో నిర్వహించింది.కొత్త ఉత్పత్తుల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ సమావేశంనకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి అవసరమైన నూతన పరిజ్ఞానం, సుస్థిర వ్యవసాయం పట్ల సంస్థ తీసుకుంటున్న ముందడుగులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరా రెడ్డి వీడియో సందేశం ద్వారా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, రైతుల సంక్షేమం పట్లతానువ్యక్తంచేసినఅభిప్రాయాలు శ్రోతలందరినీ ప్రభావితం చేశాయి.సమావేశంలో గోల్డెన్‌మార్క్ ఫర్టికెమ్ సంస్థ ప్రతినిధులుగాఎండీ శివకుమార్ వెల్మల,డైరెక్టర్ ఈరన్న,సీఈఓ మడకశిర మండలం వైబిహళ్లి పంచాయతికి చెందిన కోడిపల్లి మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రధాన అంశాలు:కొత్తగా అభివృద్ధి చేసిన మైక్రో న్యూట్రియంట్స్, వాటర్ సొల్యూబుల్ ఫర్టిలైజర్స్, బయోస్టిమ్యులెంట్స్ పరిచయంఆర్ అండ్ డి బృందం ఆధ్వర్యంలో తాజా ఉత్పత్తుల డెమోలు సాంకేతిక సెషన్లు.ఉత్తమ ప్రదర్శన చేసిన డీలర్లకు ప్రశంసలు సన్మానాలు చేపట్టారు.ఈ ఉత్పత్తులు పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ హిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి.ఈ సందర్భంగా ఎం డి శివకుమార్ వెల్మ మాట్లాడుతూ రైతుల అవసరాలను పూరించే ఉత్పత్తులను అందించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు.డీలర్ల సహకారంతోనే ఈ స్థాయికి సంస్థ ఎదిగిందన్నారు.వారి అంకిత భావానికి అయన ధన్యవాదాల తెలిపారు.

- కొత్త వ్యవసాయ ఉత్పత్తులు ప్రారంబానికి శ్రీకారం
- ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వీడియో సందేశం ద్వారా మాట్లాడిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డి



# పాల్తూరు మెయిన్ స్కూల్లో స్వచ్ఛఆంధ్ర

– హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ ఆధ్వర్యంలో పనులు



**అనంతపురం, ఏప్రిల్ 19 మనంన్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం లోని విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ ప్రాంగణంలో శనివారం స్వచ్చాంధ్ర – స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు ముమ్మరంగా సాగాయి. పలువురు స్థానికులతో కలిసి స్కూల్ కాంపౌండ్ సమీపంలోని ముళ్లపొదలను తొలగించారు. ఈ సందర్భంగా హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి మాట్లాడుతూ..“స్వర్ణాంధ్ర–2047 సంకల్పంలో భాగంగా ‘స్వచ్ఛ ఆంధ్ర’ కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుతున్నామన్నారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈసారి ‘ఈ–వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం’ థీమ్ ను ఎంచుకున్నట్లు హెడ్ మాస్టర్ చెప్పారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీసాధ్యమవుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగాఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు. ఎక్కడికక్కడ ఇ–వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.‘రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్” అనేది ఈ – వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణిపై అసత్య ఆరోపణలు ఆపండి

– నియోజకవర్గం అభివృద్ధికి అందరిని కలుపుకుని పోతాం – శింగనమల నియోజకవర్గం టిడిపి నేతలు

**అనంతపురం, ఏప్రిల్ 19 మనంన్యూస్:** శింగనమల నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించుకుంటు అభివృద్ధికి చిరునామగా పయని స్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిపై కొందరు చేస్తున్న అసత్య ఆరోపనలు ఆపాలని శింగనమల నియోజకవర్గం టిడిపి నేతలు పసుపుల శ్రీరామిరెడ్డి, దండు శ్రీని వాసులు, జిసి.బాబు, అనిల్, మదు, సాయి, చిన్న ఆంజనేయులు అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రసాద్ భార్య అంజినమ్మను ఎంపిటిగా ఎన్నికల్లో నిలబట్టుకుని టిడిపి నాయకులుగా తాము డబ్బులు ఖర్చు చేసి ప్రచారం చేసి ప్రజల మద్ధతుతో గెలిపించుకున్నామని తెలిపారు. చాలా నష్టపోయానంటూ అంజినమ్మ భర్త ప్రసాద్ ఇన్‌చార్జి మంత్రికి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుటుంబంలో సభ్యులందరికి ఎలాగైతే సమానంగా వ్యవహరిస్తామో.. పార్టీలో కూడా అదే తరహాలోనే అందరికి ఎమ్మెల్యే సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు పోతున్నారని తెలిపారు. ఒకరికి ఫీల్డ్ అసిస్టెంట్, మరొకరికి స్టోర్ డీలర్ షిప్ ఇప్పించడం జరిగిందన్నారు. ఇలా ప్రభుత్వం నుంచి కార్యకర్తలకు అందే ప్రతి సహకారంలోనూ భాగస్వామ్యులు చేస్తున్నారని తెలిపారు. అడిగనవన్ని ఇవ్వాలంటే ఎవరికి సాద్యం కాదన్నారు. మరొసారి ఏదైనా అవకాశం వచ్చినప్పుడు రాని వారికి ప్రాధాన్యత ఇస్తారనన్న



సత్యాన్ని గ్రహించకుండా నిందారపణలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిపై కొంత మంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలిచిన కొంత మంది కలవకుండాఎమ్మెల్యేపైబురదజల్లేప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేని విమర్శించిన వారందరికీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సహాయం చేశారని గుర్తుచేశారు. కలిసి పని చేయాలని సూచించిన వారి వైఖరి మాత్రం మారటం లేదన్నారు. ద్విసభ్య కమిటీ, త్రిసభ్య కమిటీలు ఎన్ని ఉన్నా పార్టీ హైకమాండ్ ఆదేశాలుపాటించాల్సిందే అన్నారు. కావున సమిష్టిగా పని చేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేద్దామని, కలిసి రావాలి తప్ప.. ఇలా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

**చిలమత్తూరు, ఏప్రిల్ 19, మనం న్యూస్:** అనారోగ్యం బెంగతో వివాహిత మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని చిలమత్తూరుపంచాయితీవడ్డిచెన్నంపల్లిలోశనివారంచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... గ్రామానికి చెందిన అశోక్ భార్య పవిత్ర (24)గతకొంతకాలంనుంచికడుపునొప్పితో బాధ పడుతోంది. తన ఆరోగ్యంపై బెంగపెట్టుకుంది.దీంతోశనివారంఉరేసుకునిఆత్మహత్యచేసుకుంది. మృతురాలకు 15 నెలల వయస్సు గల కొడుకు ఉన్నాడు. మృతురాలు తల్లి గంగరత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తునట్లు పోలీసులు తెలిపారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలో చదువు చెప్పే ఉపాధ్యాయుడిని అవమానించారు

– తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాకే ఉపాధ్యాయులకు గౌరవం దక్కింది – విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సమూల మార్పులు చేస్తున్నారు

– ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ – ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సన్మానించిన అర్బన్ నియోజకవర్గ ఉపాధ్యాయులు

**అనంతపురం ఏప్రిల్ 19 మనం న్యూస్ ప్రతినిధి :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో తన వంతు కృషి చేస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. నగరంలోని పలు పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు అప్ గ్రేడ్ చేయడం, 25 ఏళ్లుగా పోస్టులు మంజూరు కానీ పాఠశాలలకు ఉపాధ్యాయుల పోస్టులు వచ్చేలా చేయడంపై మున్సిపల్ ఉపాధ్యాయులు, టి.ఎన్.యు.ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలుపొందడానికి పరోక్షంగా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఉపాధ్యాయులు తనపై చూపిన అభిమానాన్ని తాను ఎప్పటికీ మరువలేనన్నారు. అందుకే ప్రతి నెలలోనూ కొన్ని పాఠశాలలను తాను తనిఖీ చేసి అక్కడ మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి పాలనలో ఎవరూ పాఠశాలల్లో ఉన్న ఇబ్బందులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత విద్యారంగంలో ఎన్నో మార్పులు చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. తాను పాఠశాలలను సందర్శించినప్పుడు ఏడు పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్న విషయం తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన ఐదు పాఠశాలలను అప్ గ్రేడ్ చేశారన్నారు. మరో రెండు పాఠశాలల్లో తగిన మౌలిక వసతులు కల్పించిన తర్వాత అప్ గ్రేడ్ చేస్తారన్నారు. మరోవైపు 25 ఏళ్లుగా ఎస్.కే.డి పాఠశాల ఆజాద్ నగర్ లోని పాఠశాలల్లో పోస్టులు మంజూరు కాలేదని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే పోస్టులు మంజూరు చేశామన్నారు. త్వరలోనే ప్రాథమిక పాఠశాలలను వేరుగాను, ఉన్నత పాఠశాలలను వేరుగా చేసే నిర్ణయం తీసుకుంటారన్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలను కూడా అందుబాటులోకి తీసుకొస్తారన్నారు. గత ఐదేళ్లలో ఉపాధ్యాయులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని కనీసం వారికున్న హక్కులను కూడా వినియోగించు కోలేకపోయారన్నారు.మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాత ఉపాధ్యాయ దినోత్సవం రోజు ప్రత్యేకంగా వారికి అవా ర్డులుఇచ్చి



సత్కరించడం జరుగుతోందన్నారు. వ్యక్తిగతంగా తనకు ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవం ఉందన్నారు. పూర్వ విద్యార్థులసమ్మేళనాలుజరిగితేఉపాధ్యాయులను సత్కరించి గౌరవిస్తుంటారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, విన్నపాలను తాను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని అలాగే గతంలో అనంతపురం జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కోన శశిధర్ విద్యాశాఖలో కీలకంగా పని చేస్తున్నారన్నారు. ఏ సమస్య ఉన్నా చిన్న వాట్సప్ సందేశం తోనే పరిష్కరిస్తున్నార న్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.కార్యక్రమంలోఎస్.టి.యు.జిల్లా ప్రధాన కార్య దర్శిరామాంజనేయులు,టీ.ఎన్.యు.ఎస్.జిల్లా అధ్యక్షులు జయ పాల్, రాష్ట్రసహాధ్యక్షులురామలింగప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి రమణ ప్రసాద్, ఎస్.టి.యు. రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్‌ఫణి భూషణ్, జనార్ధన్, నాగభూషణం నాయుడు, ఏ.పి.టి.ఎఫ్. నాయకులు ఓబులేష్, పెద్దన్న, నారాయణ నాయక్, జయరాం నాయుడు,శ్యామ్ కుమార్, భాగ్యరాజ్, గోవర్ధన్,గంగాధర్,యుగంధర్,ఆంజనేయులు, లక్ష్మీనారాయణ,వెంకటరాముడు,శ్రీపతి,రాజన్న,నాగరాజు, గోవర్ధన్,విరుపాక్షిగౌడ్,రామానుజన్, శ్రీనివాసులు, రామకృష్ణ, రవి, ప్రభాకర్, నరసింహులు, శ్రీనివాసులు, వేణు, నౌషద్, ప్రదీప్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.